నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శుక్రవారం 29 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 29, 2023

SANGAREDDY

పేజీలు : 8
PAGES




సిద్దిపేటలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

# క్రీడాహబ్‌గా సిద్దిపేట

## రూ.11 కోట్లతో సిద్దిపేట క్రీడా కాంప్లెక్స్ అభివృద్ధి

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- సిద్దిపేటలో ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు
- పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

8

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కల్పించడంతోనే జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు సిద్దిపేట అతిథ్యం ఇస్తున్నదని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేటలోని ఫుట్‌బాల్ స్టేడియంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రూ.11 కోట్లతో క్రీడా కాంప్లెక్స్ ఆభివృద్ధి చేశామన్నారు. సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబర్చాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. - సిద్దిపేట, డిసెంబర్28

- జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి
- ప్రజాపాలనలో ప్రొటోకాల్ రగడ
- ఫ్లెక్సీలపై కనిపించని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫొటోలు

8



అల్మాయిపేటలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

# అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

ఆరు గ్యారెంటీల అమలు కోసమే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని 3వ వార్డులో, చౌటకూరు మండలంలోని శివ్వంపేట, అందోలు మండలంలోని అల్మాయిపేట, సంగుపేట గ్రామాల్లో, మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని రాంపూర్, టేక్మాల్ మండలం చల్లపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దరఖాస్తులను పరిశీలించి ఆర్హులందరికీ ఆరు గ్యారెంటీలను వర్తింపజేస్తామని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని 647 పంచాయతీలు, ఎనిమిది మున్సిపాలిటీల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇందు కోసం ప్రత్యేకంగా 99 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కాగా ప్రొటోకాల్ పాటించడం లేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ఎక్కడా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫొటోలను ముద్రించలేదని మండిపడ్డారు.

- సంగారెడ్డి (నమస్తే తెలంగాణ)/ సంగారెడ్డి/అందోల్/చౌటకూర్/ టేక్మాల్/అల్లాదుర్గం, డిసెంబర్ 28

# మల్లన్న కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

- పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రి కొండా సురేఖ
- రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్
- ఏర్పాట్లు, కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవాలపై సమీక్ష
- కొమురవెల్లి క్షేత్రంలో అభివృద్ధి పనుల పరిశీలన

6



కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో గుట్టపై జరుగుతున్న పనులు పరిశీలిస్తున్న కమిషనర్



మెదక్ జిల్లా మానేపల్లిలో స్వయంగా దరఖాస్తుదారు వివరాలు నమోదు చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- విధివిధానాలు తెలియక ఇబ్బందిపడ్డ జనం
- ప్రజల సందేహాలు నివృత్తి చేయడంలో విఫలమైన అధికారులు
- బృందంలోని ఒక్కో అధికారి ఒక్కో తీరుగా సమాధానాలు
- గ్రామసభల వద్ద సరిపడా లేని దరఖాస్తు ఫారాలు
- అప్‌డేట్స్ కోసం ఆధార్ కేంద్రాల వద్ద జనం బారులు



సంగారెడ్డిలో ఓ జిరాక్స్ సెంటర్ వద్ద దరఖాస్తు ఫారం, జిరాక్స్‌ల కోసం వచ్చిన జనం

# గందరగోళం!

## తొలిరోజు ప్రజాపాలన అంతా అయోమయం

- ప్రొటోకాల్ పాటించని అధికారులు
- అసహనం వ్యక్తంచేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- గ్రామసభలకు సమయానికి చేరుకోని యంత్రాంగం

ప్రజాపాలన దరఖాస్తులు ఎక్కడ తీసుకోవాలి. ఎలా నింపాలి. విధివిధానాలు ఏమిటి.. ఏయే పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి..? మరి ఇప్పుడొస్తున్న పథకాలకూ దరఖాస్తు చేయాలా.. కొత్త వాటికి చేయాలా? అన్నింటికీ కలిపి మళ్లీ దరఖాస్తు చేయాలా?.. పూర్తిచేసిన దరఖాస్తులు ఎవరికి ఇవ్వాలి.. సమాచారం ఎవరిస్తారు.. ఇలా అనేక సందేహాలతో ప్రజలు అయోమయానికి గురయ్యారు. తొలిరోజు నిర్వహించిన ప్రజా పాలనలో ప్రజల సందేహాలు నివృత్తి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కార్యక్రమం నిర్వహించామా.. దరఖాస్తులు స్వీకరించామా.. అయిపోయిందా..? చేయి దులుపుకొన్నామా అన్నట్లుగా వ్యవహరించారు.ప్రజలు ఏం అడుగుతున్నారు..? వారికి ఉన్న సందేహాలను ఎలా నివృత్తి చేద్దామనే కోణంలో అధికార యంత్రాంగం పనిచేయలేదని, ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. - సిద్దిపేట, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



సంగారెడ్డిలో ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తు ఫారాలు తీసుకోవడానికి ఎగబడుతున్న జనం